క్లుప్తంగా

అక్రమ లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ అవకాశం

మాచర్ల: పట్టణంలో అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. రెగ్యులైజేషన్‌ను నిబంధనల ప్రకారం లే-అవుట్ డెవలపర్లు, ప్లాట్లు విక్రయ, కొనుగోలు దారులకు 10 నుంచి 14 శాతం చార్జిలు చెల్లించి, 90 రోజుల్లోపు లే-అవుట్‌ను క్రమబద్ధీకరించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర వివరాలకు సచివాలయాల్లో, మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చు

మాచర్ల: పట్టణ, రూరల్ పరిధిలోని ప్రభుత్వ పెన్షన్ ఉద్యోగదారులు డిసెంబర్ లోగా లైఫ్ సర్టిఫికెట్‌లు ఇవ్వాల్సిన అవసరం లేదని, జనవరి, ఫిబ్రవరిలో ఆన్‌లైన్ జీవన ప్రమాణం, ఆన్‌లైన్ సిస్టం ద్వారా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌టీఓ రాంనాయక్ కోరారు. గురువారం ప్రభుత్వ పెన్షన్‌దారులకు ఈలోపు లైఫ్ ఇవ్వాలని కొంత మంది ప్రచారం చేస్తున్న విషయాన్ని పట్టించుకోవద్దని, ఆ రెండు నెలల్లో లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తే సరిపోతుందని చెప్పారు. ఎవరైనా ఆ పేరుతో మరో రకంగా ప్రచారం చేస్తే మా కార్యాలయానికి సంబంధం లేదని, ఉప ఖజానా కార్యాలయంలో తెలియపర్చాలని, అపోహలుంటే కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు తాగునీటి సరఫరాకు చర్యలు



వెల్దుర్తి: విద్యార్థుల దాహార్తి తీర్చటం సంతోషకరమని మండాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాజ కుమారి అన్నారు. గురువారం మండలంలోని మండాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గుజ్జుల పాపిరెడ్డి తన సొంత నిధులతో నూతన మోటారు, కరెంట్ పెట్టి అందించారు. రూ.40వేల ఖర్చుతో పాపిరెడ్డి ప్రభుత్వ పాఠశాలకు మోటారు, బోరు పెట్టెను అందించటం జరిగిందని హెచ్‌ఎం చెప్పారు.

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు



పాలువాయి జంక్షన్(రెంటచింతల): స్థానిక షిరిడి సాయి ఆలయంలో గురువారం ఆలయ అర్చకులు గోపాల్ పాండే ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భజనాబృందం బాబా గీతాలను ఆలపించారు. దేవస్థానం చైర్మన్ భక్తులకు అన్నదానం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

మాచర్ల: దుర్గి మండలం నుంచి పట్టణంలోని ఇటుకల బట్టీలకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిగా నేతలు యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. దుర్గి మండలంలోని ఆత్మకూరు చెరువు ప్రాంతం, మాచర్ల పట్టణ శివారులోని రేణికుంట, కొత్తపల్లి శివారు ప్రాంతాల నుంచి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. లక్షలాది రూపాయలు అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారు.

మించాలపాడులో కార్డన్ సెర్చ్

దుర్గి: మండలంలోని మించాలపాడు గ్రామంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గురువారం ఉదయం భారీ సంఖ్యలో పోలీసులు ప్రతి ఇంటికి వెళ్లి మారణాయుధాయులు కలిగిన ఉన్నారేమోనని తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. పత్రాలు లేని వాహనాలను తీసుకుపోయారు.

రేపు పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఆగస్టు 2వ తేదీన పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో వేర్‌హౌస్ మేనేజర్ ఎస్.అనురాధ గురువారం మార్కింగ్ ఇచ్చారు. ఆగస్టు 2న ఉదయం 10:30 గంటలకు నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు హాజరవుతారన్నారు. రైతులకు ఆన్‌లైన్‌లో వారికి సెంటర్, తేదీని ఫోన్‌లో పంపిస్తారని, రైతులు వారికి కేటాయించిన తేదీ ప్రకారం యార్డుకు పొగాకు తీసుకొని రావాలన్నారు. రాష్ట్ర రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ దుర్గి మండల

అనుబంధ విభాగాల నియామకం

నరసరావుపేట రూరల్: వైఎస్సార్ సీపీ మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అనుబంధ విభాగాల కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటించింది.

ఐటీ విభాగం మండల కమిటీ అధ్యక్షుడిగా దేశం సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులుగా బైరెడ్డి గురునాథ్ రెడ్డి, ఆవుల రమేష్, ప్రధాన కార్యదర్శులుగా అన్నెం అశోక్‌రెడ్డి, నలబోతుల మంగారావు, నమ్మసాని అలరాజు, కార్యదర్శులుగా యర్రబాటి రమేష్, అరిగేల శ్రీనివాసరావు, తురకా దుర్గాప్రసాద్, కన్నెబోయిన హరీష్, జంగా రవికుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా షేక్ సైదా, మఱ్రిబోయిన రమేష్, కల్లూరి సాయి, నడింపల్లి మహేష్, జలగం గోపి, పుచ్చకాయల శ్రీనివాస్, గంజిబోయిన సున్నీలు నియమితులయ్యారు.

పంచాయతీ విభాగం కమిటీ..

పంచాయతీ విభాగం కమిటీ అధ్యడిగా మద్దికర వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులుగా దేశం శ్రీనివాస రెడ్డి, బాదుగుల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శులుగా బత్తుల బ్రహ్మయ్య, ఊడల నాగరాజు, దేవరకొండ రామిరెడ్డి, కార్యదర్శులుగా ఉల్లిగడ్డ వగరయ్య, పల్లే సాయిరామ్ రెడ్డి, నాగెండ్ల మరియాసు, చిలుకూరి వెంకటేశ్వరరెడ్డి, బిట్టు మల్లయ్య, ఎగ్జిక్యూటివ సభ్యులుగా రాల్లపల్లి రామారావు, ఆలేటి గురవయ్య, రామావత్ భీమానాయక్, వి.మోతిలాల్నాయక్, బొబ్బా కృష్ణారెడ్డి, ఇందూరి వెంకటరెడ్డి, నాలి సుబ్బయ్యలు నియమితులయ్యారు.

రైతు విభాగం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు...

రైతు విభాగం కమిటీ అధ్యక్షునిగా కట్టా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కటారు వెంకయ్య, దేవరకొండ లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ముత్యాల సోరెడ్డి, నాలి కృష్ణ, జల్లెడల అచ్చయ్య, కార్యదర్శులుగా మఱ్రిబోయిన సాంబశివరావు, కండారపు యల్లమంద, దంతాల వెంకటేశ్వర్లు, కల్లగోట్ల అప్పారావు, రాల్లపల్లి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జాస్తి రామ్మూర్తి, చాగంటి సత్యనారాయణరెడ్డి, కంగాల వెంకటేశ్వర్లు, రామావత్ హనుమత్ నాయక్, బొబ్బా మోహన్‌రెడ్డి, మైలవరపు వెంకయ్య, గంది చంద్రరావులు నియమితులయ్యారు.

సోషల్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా...

సోషల్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా కుప్పాల కేశవరెడ్డి, ఉపాధ్యక్షులుగా ముట్టుకూరు సుమంత్, బలపునూరి నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా రెడ్డం ప్రకాష్‌రెడ్డి, పసుపులేటి శంకర్, దేశం గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శులుగా కొండసాని జీవన్‌రెడ్డి, మాచర్ల చరణ్, దేడినేని గోపి, కాల్వ పేదబాబు, షేక్ సైదా, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పేరం మహేష్‌రెడ్డి, బొబ్బా ప్రతాప్‌రెడ్డి, బుసాని రామరాజు, బుజ్జిబాబు, కందుకూరి విలియం, పి.వినోద్, నల్లబోలు మంగారావు నియమితులయ్యారు.

ఆర్‌టీఐ విభాగ కార్యవర్గం

ఆర్‌టీఐ విభాగ కమిటీ అధ్యక్షుడిగా అన్నెం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా యర్రబోతుల చంద్రశేఖర్, ఉప్పుతొల్ల రామారావు, ప్రధాన కార్యదర్శులుగా మాలేపాటి బాబు, బత్తుల కిషోర్, మారేబోయిన ప్రసాదరావు, కార్యదర్శులుగా దాసరి చెన్నయ్య, కంఠ్రారపు పున్నారావు, భానావత్ అంజినాయక్, చెవుల నాగయ్య, మేకల వసంతరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఆరుమల్ల మరియదాసు, జి.కాషయ్య, మద్దికుట్ల బ్రహ్మయ్య, ముంగి తిరుపతయ్య, కె.కోటేశ్వరరావు, పాలే హనుమంతరెడ్డి, ఎస్.శ్రీనివాసరావు నియమితులయ్యారు.

మహిళా విభాగ కమిటీ అధ్యక్షురాలిగా..

మహిళా విభాగ కమిటీ అధ్యక్షురాలిగా రమావత పద్మాబాయి, ఉపాధ్యక్షులుగా చట్లా సంత, దేశం ధనమ్మ, ప్రధాన కార్యదర్శులుగా రాచకుంట మంగమ్మ, కొంగ మనెమ్మ, భీముడి మెరీనా, కార్యదర్శులుగా పులిమేల యేసుదానం, దేవిరెడ్డి రమాదేవి, పల్లె అనూష, రమానత్ మనీషాబాయి, దంతాల భాగ్యలక్ష్మి, ఎగ్జిక్యూటివ సభ్యులుగా దేవరకొండ స్వప్నా, పులి లక్ష్మి, మిరియాల కవిత, తురకా శ్రీలక్ష్మి, షేక్ జానీబేగం, మక్కెన వీరమ్మ, బత్తుల లీలావతి నియమితులయ్యారు.

యువజన విభాగం కమిటీ..

యువజన విభాగం కమిటి అధ్యక్షుడిగా యకతిల బుచ్చిబాబు, ఉపాధ్యక్షులుగా తిరుమలరెడ్డి రవికాంత్‌రెడ్డి, రామిశెట్టి బాబూరావు, ప్రధాన కార్యదర్శులుగా తొండెటి ఏడుకొండలు, దంతాల బుద్దయ్య, దేశం శివారెడ్డి, కార్యదర్శులుగా మఱ్రిబోయిన సుబ్బారావు, రమావత బాలునాయక్, పలపల హనుమంతరావు, కొప్పుల కొండలు, పుచ్చకాయల ఓంకారం, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నక్కా ఆదినారాయణ, తోట రంగయ్య, రమావత్ హనుమంత్ నాయక్, చల్లా కొండలు, కటారి సైదులు, యరబోతుల సత్యనారాయణ, దేవర శ్రీను నియమితులయ్యారు.

అంగన్‌వాడీ విభాగ కమిటీ..

అంగన్‌వాడీ విభాగ కమిటి అధ్యక్షురాలిగా చింతా లక్ష్మి, ఉపాధ్యక్షులుగా ముట్టుకూరి జయలక్ష్మి, పగిడిపల్లి స్వప్న, ప్రధాన కార్యదర్శులుగా బలుసుపాటి సైదమ్మ, పేరుపోగు శృతి, గొరెడ్డి నవనీత, కార్యదర్శులుగా మండ్లి శ్రావణి, బొబ్బా స్వాతి, అన్నెం మల్లేశ్వరి, బొజ్జా అంజమ్మ, బాణావత్ సంధ్యాబాయి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మాదాసు వరలక్ష్మి, జంపని ధనలక్ష్మి, పారుగుని మల్లేశ్వరి, ఉల్లిగడ్డల శ్రీలక్ష్మి, మిరియాల చంద్రకల, మోతుకు మన్నెమ్మ, వి.కవితాబాయి ఉన్నారు.

డాక్టర్ల విభాగం అధ్యక్షుడిగా..

డాక్టర్ల విభాగం అధ్యక్షునిగా మారేబోయిన వెంకయ్య, ఉపాధ్యక్షులుగా జక్కా మణికంఠ, బుర్రి వెంకయ్య, ప్రధాన కార్యదర్శులుగా షేక్ ఖాసీం పీరా, పుచ్చకాయల రామ్మోహనరావు, కత్తి కనకాల రెడ్డి, కార్యదర్శులుగా రంగిశెట్టి శ్రీనివాసరావు, జరిగల రంగారావు, బాలేబోయిన నాగరాజు, బంగారు వేణుగోపాలచారి, తాండ్రపతి జాన, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బొల్లా మల్లికార్జునరావు, రాయపాటి సుమలత, తండు ఏడుకొండలు, ముమ్మడి బాలబ్రహ్మచారి, వన్‌కూడవత్ స్వామినాయక్, బండారునాగరాజు, మఱ్రిబోయిన మోహెన్ నియమితులయ్యారు.

గ్రీవెన్స్ విభాగ కమిటీ..

గ్రీవెన్స్ విభాగ కమిటీ అధ్యక్షునిగా మఱ్రిబోయిన కొండలరావు, ఉపాధ్యక్షులుగా మద్దికర్ర అంజిరెడ్డి, కసుల అంజిఆబు, ప్రధాన కార్యదర్శులుగా సభావత్ శ్రావణ్ నాయక్, కేశంశెట్టి అంజయ్య, కార్యదర్శులుగా తల్లూరి రామారావు, భానావత్ రవినాయక్, రాచకుంట నాగరాజు, శీలం గాలయ్య, వడితే భగీరథ్ నాయక్, ఎగ్జిక్యూటివ సభ్యులుగా కె.నాగరాజు, దృజకుల బక్కయ్య, సింగంశెట్టి బంగారయ్య, ఉడతల శ్రీను, మేకల లింగారావు, బిజ్జారపు సైదాలు నియమితులయ్యారు.

బూత్ కమిటీ విభాగం..

బూత్ కమిటీ విభాగం అధ్యక్షులుగా బొబ్బా సీతారామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జంగా యల్లమంద, రామిశెట్టి సైదారావు, ప్రధాన కార్యదర్శులుగా నంద్యాల శివారెడ్డి, సిహెచ్.నాగబ్రహ్మయ్య, పుచ్చకాయల రామకృష్ణ, కార్యదర్శులుగా నక్కా ఆదినారాయణ, మద్దికర శ్రీనివాసరెడ్డి, ఏరుగుని శ్రీనివాసరావు, సగిలి శ్రీకాంత్‌రెడి, తిరుమలరెడ్డి రవికాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పుత్తా మారుతీప్రసాద్, వేలిదండి బ్రహ్మయ్య, రాయపాటి సునీల్, రాచకొండ రమేష్, గంగారపు హనిమిరెడ్డి, యర్రం ప్రభాకర్, కల్లూరి సాయిలు నియమితులయ్యారు.

వాణిజ్య విభాగ కమిటీ..

వాణిజ్య విభాగ కమిటీ అధ్యక్షుడిగా మద్దికర ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యక్షులిగా వై.వెంకటేశ్వర్లు, కపలవాయి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా తోటకూర నాగేశ్వరరావు, గార్లపాటి రామిరెడ్డి, పుత్తా మారుతీ, కార్యదర్శులుగా పసుపులేటి వెంకట్రామయ్య, మమ్ము శివరామ్, కోటసిరి శ్రీను, మఱ్రిబోయిన రాజారావు, ఎల్లెబోయిన నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ సభ్యులుగా బాలెబోయిన నరేంద్ర, బత్తుల శ్రీనివాసరావు, సంక్రాంతి గురువులు, మేకల సాంబయ్య, బండ్ల వెంకటేశ్వర్లు, తురకా వెంకటేశ్వర్లు, దేవరకొండ రామిరెడ్డి నియమితులయ్యారు.

విద్యార్థి విభాగ కమిటీ..

విద్యార్థి విభాగ కమిటీ అధ్యక్షుడిగా చింతా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా నంద్యాల శివారెడ్డి, కురకుల మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా తురకా సత్యనారాయణ, శంకరశెట్టి వెంకటనర్సయ్య, ఇందూరి వెంకటరెడ్డి, కార్యదర్శులుగా ముధావత్ స్వామి నాయక్, గుడెటి వంశీ, బలుసుపాటి నాగరాజు, అరిగేల అశోక్, పగిడిపల్లి శ్రావణ్‌కుమార్,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గెల్లి సంషీర్‌బాబు, రెడ్డం ప్రకాష్‌రెడ్డి, యేల్చూరి మణికంఠ, చింతా ఆంజనేయులు, దేవిరెడ్డి వెంకటేశ్వర్లు, బలుసు దట్టేశ్వరరావు, కొండసాని నాగార్జునరెడ్డి నియమితులయ్యారు.

సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా..

సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా కటకం చిన వెంకయ్య, ఉపాధ్యక్షులిగా చెన్నుపాటి సీతారామయ్య, మాదాసు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కటకం శ్రీనివాసరావు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, కర్పూరపు లక్ష్మీనారాయణ, కార్యదర్శులుగా గాయి శ్రీనివాసరావు, మాదారపు కోటేశ్వరరావు, దుద్దుకూరి కృష్ణ, చింతకాయల తారకం, మట్టపల్లి లింగయ్య, కార్యదర్శిగా బత్తుల వెలంగిణి రాజ్, గాలి వెంకట రామారావు, పాలేపల్లి సామేలు, గెల్లిపోగు మరియదాసు, భీమవరపు శ్రీనివాస్, చల్లా మల్లికార్జునరావు, ముత్యలపాటి నాగరాజు నియమితులయ్యారు.

వలంటీర్ల విభాగ కమిటీ..

మండల వలంటీర్లు విభాగం అధ్యక్షునిగా కందుకూరి నరేష్, ఉపాధ్యక్షులుగా మూసం శివ, యకతిల రత్నకుమారి, ప్రధాన కార్యదర్శులుగా ఉల్పా బ్రహ్మయ్య, పల్లే మౌనికా, దట్టి దివ్యారెడ్డి, కార్యదర్శులుగా రాచకుంట రామారావు, గంగారపు హనిమిరెడ్డి, సగిలి నరేంద్రరెడ్డి, లింగా రమేష్, పిట్లా శ్రీను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా శీలం గంగారపు, దేశం అనునాగజ్యోతి, కోట రాజేష్, ఒదల సాయి, మద్దికర శ్రీనివాసరెడ్డి, కటారి ముక్కంటి, మేకల అంకమ్మరావు నియమితులయ్యారు.

చేనేత విభాగ కమిటీ..

చేనత విభాగం కమిటీ అధ్యక్షుడిగా యరనాగుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గోలి శివ, యరనాగుల కాశీ, ప్రధాన కార్యదర్శిగా గోలి బాల బ్రహ్మయ్య, యరనాగుల లింగయ్య, మునం దుర్గ, కార్యదర్శులుగా బండారు సాంబశివరావు, కలా లక్ష్మీనారాయణ, జలి రమేష్, గోరిగే చౌడయ్య, గోరిగే శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా యరనాగుల శివ, జంధ్యాల నారాయణ, చప్పల అనిల్, నాగేండ్ల బంగారు బాబు, గాలి రమేష్, చప్పల నరేష్, యరనాగుల రంగారావు నియమితులయ్యారు.

బీసీ విభాగ కమిటీ..

బీసీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా జంగా కొండలు, ఉపాధ్యక్షులుగా మాపర్తి గోపి, చెన్నూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా తెల్లవరపు సైదులు, బాలిబోయిన ఆవులయ్య, వీర్ల వీరాంజనేయులు, కార్యదర్శులుగా పాశం పూర్ణచంద్రరావు, మద్దికుంట్ల బ్రహ్మయ్య, మఱ్రిబోయిన సునీల్, శీలం శ్రీనివాసరావు, మమ్ము వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మర్ర వీరయ్య, దూపాటి నాగేశ్వరరావు, పాలేపోయిన పాపరావు, బలుసుపాటి నాగేశ్వరరావు, భూపతి రాజు, పాత అప్పారావు, చెప్పల రమేష్ నియమితులయ్యారు.

ఎస్సీ విభాగ కమిటీ..

ఎస్సీ విభాగ కమిటీ అధ్యక్షునిగా మాచర్ల యేసయ్య, ఉపాధ్యక్షులుగా రాయపాటి మాణిక్యం, గంగవరపు సుందరరావు, ప్రధాన కార్యదర్శులుగా మాచర్ల మిచెల్, పులిమెల రమేష్, రాయపాటి కోటేశ్వరరావు, కార్యదర్శులుగా తేరబోయిన నాగరాజు, పి.రాంబాబు, యెండూరి మార్క్, మాచర్ల మరియదాసు, పాలేపల్లి మాణిక్యరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కనకరాజు వెంకయ్య, పాలేపల్లి మాణిక్యరావు, కనకరాజు వెంకయ్య, గెల్లిపోగు మరియదాసు, ఆరుముల రత్నప్రకాష్, కోటా రాజేష్, కలుకూరి హరికృష్ణ, దర్శి సూర్యం, యర్రం సుబ్బారావులు నియమితులయ్యారు.

మైనార్టీ విభాగ కమిటీ..

మైనార్టీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా షేక్ చిన హుస్సైన్, ఉపాధ్యక్షులుగా షేక్ రహంతుల్లా, షేక్ మస్తాన్‌వలి, ప్రధాన కార్యదర్శులుగా షేక్ సుభాని, షేక్ మౌలాలి, షేక్ నాగుల్ మీరా, కార్యదర్శులుగా షేక్ జానీభాషా, షేక్ బక్కజానీ, షేక్ జానీభాషా, షేక్ లాల్, ఎగ్జిక్యూటివ సభ్యులుగా షేక్ ఖాసీం, షేక్ మస్తాన్‌వలీ, షేక్ నాసర్ వలీ, షేక్ మహమ్మద్, షేక్ జానీభాషా, షేక్ సుభాని, సయ్యద్ నాగూల్ మీరా నియమితులయ్యారు.

క్రిస్టియన్ విభాగ కమిటీ..

క్రిస్టియన్ విభాగ కమిటీ అధ్యక్షుడిగా మాచర్ల అనిల్, ఉపాధ్యక్షులుగా కుంచే నాగరాజు, రాయపాటి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులుగా పగిడిపల్లి గోపిచంద్, కొమ్ము కనకయ్య, మిరియాల లక్ష్మయ్య, కార్యదర్శులుగా తోడేటి రామలింగయ్య, కర్ల మిరియకుమార్, కల్లు సైదులు, చింతా విజయ్‌కుమార్, తేరబోయిన నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొణతం చినదావీదు, రాయపాటి సాల్మన్, పులిపాటి బొయేజు, రాయపాటి మరియబాబు, గెల్లెపోగు కరుణాకరరావు, ఆలేటి కల్యాణ్, కడియం నాగేశ్వరరావు నియమితులయ్యారు.

ఎస్టీ విభాగ కమిటీ..

ఎస్టీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా వన్‌కుడవత్ భీముడునాయక్, ఉపాధ్యక్షులుగా వడితే రాంబాబు నాయక్, భానావత్ బోజ్యా నాయక్, ప్రధాన కార్యదర్శులుగా భానావత్ మోతినాయక్, భానావత్ రవినాయక్, కుంబాల శ్రీను, కార్యదర్శులుగా దేవర నాగేశ్వరరావు, కంద్రకొండ లక్ష్మీనారాయణ, పలకీర్తి రవి, యాకిసిరి మారయ్య, మొగిలి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మండ్లి పాల వెంకయ్య, యాకసిరి శ్రీను, అంగోతు బిక్కానినాయక్, వన్‌కుడవత్ కునియా నాయక్, రామావత్ భగీరథ్‌నాయక్, రామవత్ కోట్యానాయక్, దాడి రవినాయక్ నియమితులయ్యారు.

దివ్యాంగుల కమిటీ..

దివ్యాంగుల కమిటీ అధ్యక్షునిగా చల్లంచర్ల బాలస్వామి, ఉపాధ్యక్షులుగా కటకం గోవర్ధనగిరి, మారేపాగు చినరాములు, ప్రధాన కార్యదర్శులుగా మార్తం రామకృష్ణ, యాదల లక్ష్మి, నంద్యాల కేశవరెడ్డి, కార్యదర్శులుగా యర్రబోతుల ఏడుకొండలు, మిరియాల నాగేంద్రమ్మ, కే అంజమ్మ, చల్లా ఏత్తేజమ్మ, గట్లా గాయత్రీరెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నాగేంద్ర వెంకటశివయ్య, పేర్ల లింగయ్య, పొలిమేర సుజాత, నందికొండ రామాంజి, షేక్ జానీ, బాలిరెడ్డి లక్ష్మారెడ్డి, చింతా రామకృష్ణ నియమితులయ్యారు.

వైఎస్సార్‌టీయూసీ విభాగం..

వైఎస్సార్‌టీయూసీ విభాగం అధ్యక్షునిగా కర్నాటి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా నాగెండ్ల శ్రీను, కన్నెబోయిన నాసరయ్య, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరి లక్ష్మారెడ్డి, రమావత్ బాలసింగ నాయక్, షేక్ ముస్తఫా, కార్యదర్శులుగా కొత్తపల్లి పరమయ్య, కోట శ్రీమోన్, ఏనుగుల సుబ్బారావు, బత్తుల మంగరాజు, శీలం గంగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పత్తిపాటి నారాయణ, చట్లా వెంకయ్య, రమావత్ వినోద్‌నాయక్, మట్టపల్లి లింగయ్య, భానావత అంజినాయక్, దంతాల రామోజి, పుచ్చకాయల పవన్‌కుమార్ నియమితులయ్యారు.

మండల ప్రచార విభాగ కమిటీ

మండల ప్రచార విభాగ కమిటీ అధ్యక్షుడిగా తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా పల్లె చంద్రశేఖరరెడ్డి, బండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా దేవినీడి గోపి, యేటి సత్యనారాయణ, శాఖమూరి శివరామకృష్ణ, కార్యదర్శులుగా బంపాల సైదయ్య, చల్లగుండ్ల బాలు, లుకా మణికంత, పొన్నూరి మరియదాసు, దొడ్డా వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మండ్లి మల్లయ్య, సయ్యద్ నన్నేసా, కటారి శ్రీను, కన్నెబోయిన నాగలక్ష్మి, రామవత్ చంద్రనాయక్, దాడి సుబ్బారావు నాయక్, షేక్ జన్నీర్ నియమితులయ్యారు.

పాఠశాలలను వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

- రెంటచింతలలో 32 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



మల్లవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

రెంటచింతల: మండలంలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలలో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలను భర్తీ చేయలేదు. మండలంలో 22 ప్రాథమిక, 4 ప్రాథమి కోన్నత, 6 ఉన్నత పాఠశాలున్నాయి. ఈ పాఠశాలలో మొత్తం 121 మంది ఉపాధ్యాయులు అవసరం కాగా కేవలం 89 మంది మాత్రమే ఉన్నారు. మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఆరుగురు, పశర్లపాడు, జెట్టిపాలెం, తుమృకోట, గోలి, తదితర గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో మరో 26 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పల్నాడు జిల్లాలోని చివరి మండలం కావడం వలన రెంటచింతల మండలంలో పని చేయడానికి ఉపాధ్యాయులు ఆసక్తి చూపకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలలో చేరే విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. మండలంలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలో 3,386 మంది విద్యార్థులు చదువుతున్నారు.

గుంతతో అవస్థలు



ఆర్టీసీ బస్టాండ్ ఎదురు ఉన్న గుంత

పిడుగురాళ్ల: పట్టణంలోని ఆర్‌టీసీ బస్టాండ్ నుంచి బస్సులు వచ్చే మార్గంలో పెద్ద గుంత ఏర్పడింది. హైదరాబాద్ నుంచి బస్సులు కానీ, లారీలు కానీ పెద్ద వాహనాలు వస్తే బస్సు ఆ చివరి మార్గం నుంచే వెళ్లాల్సిన పరిస్థితి. అలాంటి మార్గంలో బస్సులు గుంతలో పడి ప్రయాణికులకు గాయాలైన ఘటనలు ఉన్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు.

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

మాచర్ల: పట్టణంలో రూ.3 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మాచర్ల పురపాలక సంఘ సమావేశం గురువారం కౌన్సిల్ హాలులో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చైర్మన్ మదార్ సాహెబ్ అధ్యక్షత నిర్వహించారు. 31 వార్డుల్లో రోడ్లు లేని శివారు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీ, తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపాలిటికి వచ్చే నిధులతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పేరాల సిద్దమ్మ, కమిషనర్ వేణుబాబు పాల్గొన్నారు.

మిరప పంట సాగుకు సన్నద్ధం



నర్సరీలలో పెరుగుతున్న మిరప నారు

పిడుగురాళ్ల: పట్టణ ప్రాంతంలోని రైతులు మిరప పంట సాగుకు సన్నద్ధమవుతున్నారు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు భూమి పదునెక్కటం, అంతే కాకుండా శ్రీశైలం జలశయం నిండి, సాగర్ డ్యాం కూడా నిండుకుండగా ఉండటంతో పంటలు వేసుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు. కాలువ ఆయకట్టు రైతులు కూడా ఈ ఏడాది మిరప పంట సాగుకు సిద్ధమయ్యారు. బోర్ల కింద ఉన్న రైతులు ఇప్పటికే మిరప పంట వేశారు. గత ఏడాదిలో సరైన గిట్టుబాటు ధరల లేదని, ఈ ఏడాదైనా సరైన గిట్టుబాటు ధర దొరికితే చేసిన అప్పులు తీర్చుకోవచ్చునని ఆశాభావంతో సాగుకు సన్నద్ధమవుతున్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



స్కాలర్‌షిప్‌ల పంపిణీ చేస్తున్న దృశ్యం

మాచర్ల: బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గత సంవత్సర పరీక్షలలో ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్ బాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుంచి 10వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నట్లు చెప్పారు. చైర్మన్, ఫౌండర్ కె.చాంద్‌పాషా ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం మల్లికార్జునరావు, అమర్నాథ్‌లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జూపల్లి గంగాధర్ బాబు, వనమా సుబ్బారావు, షేక్ ఆయేషా సుల్తానా, రమీజూన్, ఇన్‌స్ట్రక్టర్ జ్యోతిలున్నారు.

ఇళ్ల సర్వే పారదర్శకంగా పూర్తిచేయాలి

శావల్యాపురం: కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో చేపడుతున్న ఇళ్ల సర్వే కార్యక్రమం పారదర్శకంగా చేయాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీర్లు సర్వేయర్లు పంచాయతీ కార్యదర్శులకు సర్వే ప్రక్రియపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ మండలంలోని కనమర్లపూడి, శానంపూడి, కొత్తలూరు, కారుమంచి, వేల్పూరు, పోట్లూరు ఆరు రెవెన్యూ గ్రామాల్లో ఇళ్లను ఖాళీ స్థలాలను రోవర్ యంత్ర పరికరం ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో కొలతలు తీసి సంబంధిత యాజమాని సమగ్ర వివరాలు సేకరించి ఆన్‌లైన్ నమోదు చేయాలన్నారు. డాక్యూమెంట్లు తగిన ఆధారాలు చూపని లబ్ధిదారులకు సంబంధించి గ్రామపెద్దల సమక్షంలో విచారణ చేసిన అనంతరం వారి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ పి.సుగుణ, మండల సర్వేయర్ రవికుమార్, మాస్టర్ ట్రైనర్ సర్వేయర్ సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి



సత్తెనపల్లి: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల నుంచి ఎల్లప్పుడూ మన్ననలు లభిస్తాయని సత్తెనపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు షేక్ ఎలవర్తిపాటి జైబున్నీసా అన్నారు. గత 32 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో బాధ్యతలు నిర్వహించిన సత్తెనపల్లి డిప్యూటీ ఎంపీడీఓ అన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా పట్టణంలోని మన్నెం రెసిడెన్సీలోని కుసుమ ఫంక్షన్హలులో సత్తెనపల్లి ఎంపీడీఓ బండి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సత్తెనపల్లి ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, రాజుపాలెం ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని డిప్యూటీ ఎంపీడీఓలు హాజరై శ్రీనివాస రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు.